

# కూర్చీ పదిలమేనా..?

◆ అవిశ్వాసం కోసం పావులు కదుపుతున్న కాంగ్రెస్ ◆ అంతర్మథనంలో బీఆర్ఎస్ నాయకులు

**వంగూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** అధికారం మారడంతో అసమ్మతి నాయకుల పని తీరు, వ్యవహార శైలితో అవిశ్వాసానికి అడుగులు పడుతున్నాయి. మండల స్థాయి నాయకులపై సొంత పార్టీలోనే అసమ్మతి నిగురుగప్పిన నిప్పు వలె పేరుకుపోయింది. దీనికి పదవుల్లో ఉన్న నాయకుల వ్యవహార శైలి మాట దురుసు,ఒంటెద్దు పోకడలతో అధికారంలో ఉన్న నాడే అసమ్మతి రాజుకుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు బీఆర్ఎస్ నాయకులు చేతులు కలుపడంతో ప్రజా ప్రతినిధులుగా చెలామణి అవుతున్న నాయకులను కూర్చీ దించాలనే కుట్రలు పన్నుతూకాంగ్రెస్‌కు దగ్గరవ్వడానికి దారులు వెతుకుతున్నారు.వంగూరు మండలంలో 10 ఎంపీటీసీ స్థానాల్లో 7బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, 3 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొంది బీఆర్ఎస్ పార్టీ ఎంపీపీ పీఠాన్ని దక్కించుకుంది. అయితే బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఎంపీపీ భర్త వ్యవహారశైలి నచ్చకపోవడంతోఅధికారంలో ఉన్నప్పుడే పూర్తి స్థాయిలో ఎంపీపీపై బీఆర్ఎస్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు.అధికారం మారడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో అంతర్గతంగా మంతనాలు కొనసాగిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు ఎలాగైనాతమ అభ్యర్థిని ఎంపీపీకూర్చీలో కూర్చొబెట్టాలనే ధృడ సంకల్పంతో పావులు కదుపుతూ బీఆర్ఎస్ ఎంపీటీసీలు,వారి సన్నిహిత వర్గంతో సంప్రదింపులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంతమండలం కావడంతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్‌చిక్కుడు వంశీకృష్ణ వంగూరు మండలంపై ప్రత్యేక దృష్టి సారించి పావులు కదిపే అవకాశం కనిపిస్తోంది. ఏదీ ఏమైనా అసమ్మతి సెగలు పొగలు పొగలుగా కమ్ముకొస్తున్నాయి.దీనికి అనుగుణంగా కాంగ్రెస్ నాయకత్వం అవిశ్వాసానికి అడుగులేస్తోంది.అదును చూసిపంజా విసరడానికి లోలోపల ఎంపీ టీసీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎవరి ప్రయత్నం వారిదే అన్నట్లుఅధికారంనిలుపుకోవడానికి, పార్టీలు మారడానికి నాయకులు సిద్ధమనే సాంకేతాలు వినిపిస్తున్నాయి.కొందరు నాయకులు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రులతో కూడా సంప్రదింపులుజరుపుతున్నట్లు విశ్వసనీయసమాచారం. పార్టీలో చేరికలో జోక్యం చేసుకోవడానికి విముక్తత చూపుతున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి సొంత మండలం కావడంతో ఈ పంచాయతీ సీఎం దగ్గరకు వెళ్లే అవకాశం ముమ్మరంగా కనిపిస్తోంది. ఎన్నికలు జరిగి నెల కూడా గడవక ముందే పార్టీ నాయకులను చేరు ్చకూకోడదనే స్థానిక మండల నాయకత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మండల నాయకుల కూర్చీ పంచాయతీ ఎంత వరకు తీసుకెళ్తుందో, పార్టీ నాయకులు ఎలాంటి వ్యూహా, ప్రతి వ్యూహాలు కూర్చీలు పదిలంగా ఉంచుకుంటారో, కూర్చీల కోసం పార్టీలో మారుతారనేది మండల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

● వినియోగదారుల హక్కులను కాపాడాలి : జడ్పీ సీఈఓ శైలజ





మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శైలజ, హాజరైన చౌకధర డీలర్లు, ఇతర అధికారులు

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 23 ప్రభాతవార్త :** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఘనంగా జాతీయ వినియోగారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ శైలజ మాట్లాడుతూ వినియోగదారులకు హక్కులు ఉంటాయని వినియోగదారుల హక్కులను కాపాడాలని, వినియోగదారుల హక్కుల చట్టం 1986లో అమలులోకి వచ్చిందని, ఈ హక్కును కొన్ని మార్పులు చేర్పులతో 2019లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారని అన్నారు. వినియోగదారులు, రాయితీలు, ఉచిత ప్రకటనలు లాంటివి ఆన్‌లైన్‌లో చూసి మోసపోవద్దని ఇలాంటి మోసపూరిత ప్రకటనల్ని నమ్మొద్దని ఉచిత వైఫై ద్వారా హకర్లు సులువుగా దోచేస్తారని, పాస్వర్డ్‌లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటిపిలను ఇతరులతో పంచుకోద్దని, వినియోగదారుడు ఏదైనా వస్తువును కొనుగోలు చేస్తున్నప్పుడు వస్తువు తయారీ చిరునామా, వస్తువు తయారీ తేదీ, వస్తువు గడువు తేదీ, కస్టమర్ కేర్ నంబర్‌లను సరిచూసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్, క్యూఆర్ కోడ్‌సిస్టం, మొబైల్ ఆప్‌ల ద్వారా చెల్లింపులు జరిపే ముందు వినియోగదారులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా వస్తువు కొంటే రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. వినియోగదారులు మోసానికి గురైతే జిల్లా కన్జ్యూమర్ ఫోరమ్‌లో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో డిఎఓ, జడ్పీ సీఈఓ, డీఈఓ, డిసిఎస్ఓ, కన్జ్యూమర్ ఆర్గనైజేషన్లు, చౌకధర డీలర్లు పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

● హైకోర్టు న్యాయమూర్తి సి.వి.భాస్కర్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 23 ప్రభాతవార్త :** కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని హైకోర్టు న్యాయమూర్తి సివి భాస్కర్‌రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా కోర్టు సముదాయాన్ని శనివారం ఆయన పరిశీలించారు. తొలిసారి నారాయణపేట జిల్లా కోర్టుకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తికి జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ, సీని యర్ సివిల్ జడ్జి,జూనియర్ సివిల్ జడ్జిలు ఘన స్వాగతం పలికారు.అనంతరం హైకోర్టు న్యాయమూర్తి భాస్కర్‌రెడ్డి కోర్టు సముదాయంలోని జిల్లా జడ్జి, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీల కోర్టు హాళ్లను, స్టాఫ్‌రూమ్, సెక్షన్ రూమ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, ఆఫీసర్స్ చాంబర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గదిని పరిశీలించారు.బార్ అసోసియేషన్ ఛాంబర్‌లో బార్ అసోసయేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షులు దామోదర్‌గౌడ్, సీనియర్ న్యాయవాది నాగూరావు నామోజీలు హైకోర్టు న్యాయమూర్తి భాస్కర్‌రెడ్డిని శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా న్యాయమూర్తి కోర్టు హాల్‌లో ఏర్పాటు చేసిన జ్యుడిషి యల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో జిల్లా మహ్మద్ అబ్దుల్ రఫీ నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో హైకోర్టు న్యాయ మూర్తి సి.వి. భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్నికోర్టుల పరిధిలో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కేసులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. తక్కువ సమయంతో కూడిన డేట్‌లు ఇచ్చి కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. హైకోర్టులో బెంచీ మీద రోజు 30 కేసులను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. తన దగ్గరకు వచ్చిన కేసులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. జిల్లా కోర్టులో ఏమైనా అసలు ఉన్నాయా? అని జడ్జిలు అందరిని ఆయన అడిగి తెలుసుకున్నారు. కోర్టులో స్టాఫ్ తక్కువగా ఉందని, మొత్తం 105 స్టాఫ్‌లో కేవలం 48 మంది మాత్రమే ఉన్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ హైకోర్టు న్యాయమూర్తికి తెలిపారు. కోస్గి కోర్టు పరిధిలో స్టేనో లేదని, కోర్టు భవనం కూడా శిథిలావస్థకు చేరిందని కోస్గి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఫరీన్ బేగం తెలిపారు. స్పందించిన హైకోర్టు న్యాయమూర్తి కొత్త నియామకాలకు నోటిఫికేషన్ ప్రకటించే అవకాశం ఉందని ఒక్క జిల్లా కోర్టులలోనే కాదు హైకోర్టులోనూకొరత ఉందన్నారు.మొదటిసారి నారాయణపేటకు వచ్చానని, కోర్టుల పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.సమావేశంలో సీనియర్‌సివిల్ జడ్జి శ్రీనివాస్,జూనియర్ సివిల్ జడ్జిలు ఉమర్, జకియా సుల్తానా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి సి.వి.భాస్కర్‌రెడ్డి

# సమానత్వంతో జీవించాలి

● జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ సర్వమత సమానత్వంతో మెలగాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి అన్నారు. క్రైస్తవుల పవిత్ర పండుగ క్రిస్మస్ పురస్కరించుకుని జడ్చర్ల కేంద్రంలో ఎంబి చర్చిలో నిర్వహించిన మిని క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కుల మల భేదాలు లేకుండా అందరు కలిసికట్టుగా సమానత్వంతో జీవించాలని కోరారు. జడ్చర్ల నియోజకవర్గం ప్రజలందరు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఏసు క్రీస్తు దీవెనలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అర్హులైన నిరుపేదలనే గుర్తించి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం పేద క్రైస్తవులందరికి రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ కానుకగా ఇస్తున్న దుస్తులను పంపిణీ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో పాటు క్రిస్మస్ సెలబ్రేషన్ ఆర్గనైజింగ్ కమిటి అధ్యక్షుడు జి.డి నిత్యానందము, వైస్ ప్రెసిడెంట్ రెవ. కె.విలియం బూత్ జనరల్ సెక్రెటరీ రెవ.కె. ఏలియా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రెవ వి. ప్రకాష్, ట్రెజరర్ పాస్టర్ జి. స్టీవెన్ సలహాదారులు బ్రదర్ జి.సి. ఫిలేమోన్, టి. పరంజ్యోతి, పిలలోగు, ఎబినేజర్, తిమోతి, రత్నం, ఎజె గిడియోన్, జిజె డేనియల్, యూపి విద్యాసాగర్, కెజె పరంజ్యోతి పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తాం

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**అమరచింత,డిసెంబర్ 23,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని మక్తల్ ఎమ్మెల్యే,వాకిటి శ్రీహరి అన్నారు.శనివారం ఆత్మకూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పేదల క్రిస్టియన్ల కు కానుకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే,వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే రెండు పథకాలు అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ప్రతిపక్షా పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్ని అబండాలు మోపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు.అలాగే రైతులకు రుణమాఫీ,500 కే గ్యాస్ సిలిండర్,పెన్షన్లు,ఇందిరమ్మ ఇండ్లు హరులైన వారికి త్వరలో అందిస్తామని ఆయన అన్నారు.మక్తల్ నియోజకవర్గంలో రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు.ఘనంగా సన్మానించిన అధికారులు,మక్తల్ ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి,పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి,కేశం నాగరాజు గౌడ్‌ను ఆత్మకూర్ మండల ఎంపీపీ బంగారు శ్రీనివాసులు,వైస్ ఎంపీపీ,కోటేశ్వర్ మండల జడ్పిటిసి,శివరంజని అధికారులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

### క్రిస్మస్ పండగను ఘనంగా నిర్వహించుకోవాలి: మక్తల్ ఎమ్మెల్యే

**ఉట్కూర్, డిసెంబరు 23 ప్రభాతవార్త:** మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో క్రిస్మస్ సోదరులకు కానుకలు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. క్రిస్మస్ పండగ సందర్భంగా గవర్నమెంట్ ఇచ్చిన కానుకలను క్రిస్టియన్ సోదరులకు పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలను అన్ని కులాలను అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విఘ్నేశ్వర్‌రెడ్డి,టౌన్ అధ్యక్షులులింగం,సీనియర్‌కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన..

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- వినతుల రూపంలో ప్రజా సమస్యలు
- ప్రజావాణికి అపూర్వ స్పందన



నిఖిత కుటుంబానికి భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ప్రజా స్వామ్యంలో ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు పాలకుల చుట్టు తిరిగే కంటే పాలకులే ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించి ప్రజల వద్దకు పాలన తీసుకొని రావడమే నిజమైన ప్రజా పాలన అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను పాలకులకు విన్నవించుకునేందుకు వినతుల రూపంలో ప్రజా సమస్యలను అందించారు. వివిధ సమస్యలతో కూడిన నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు అందించారు. అధికారులు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. గత కొంత కాలం క్రితం మన్ననూర్ గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడిన నిచత కుటుంబ సభ్యులు మా కుటుంబానికి న్యాయం చేయాలని ధరఖాస్తు చేసుకోవడంతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్పందించి నిచత సోదరుడికి ఔట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో చోటు చేసుకున్న సమస్యలను తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ ద్వారా వారి సమస్యలను తెలుసుకొని అక్కడే పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడవద్దనే ప్రజా పాలనలో ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చి పాలకులు, అధికారులు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేందర్, గౌరి శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# యువత శక్తి ముందు ఏ శక్తి సాటి రాదు

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ● యువజనోత్సవాలు యువతలో స్ఫూర్తి నింపాలి : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** యువత శక్తి ముందు ఏ శక్తి సాటి రాలేదని యువత కష్టపడి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియంలో వనపర్తి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజనోత్సవాలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యువజన ఉత్సవాల్లో భాగంగా వివిధ కళారంగాల్లో విద్యార్థుల కోసం చేపడుతున్న పోటీల్లో విద్యార్థులు ప్రతిభను కనబర్చాలని సూచించారు. యువత ఉక్కు సంకల్పంతో లక్ష్యాలను అధిరోహించాలన్నారు. వంద మంది యువకులను నాకు ఇవ్వండి దేశంలో నేను క్రాంతి తీసుకువస్తాను అన్న వివేకానందుడి మాటలను కలెక్టర్ గుర్తు చేస్తూ యువతలో స్ఫూర్తిని నింపారు. యువత, విద్యార్థులు స్వామి వివేకానంద చూపిన మార్గాలకు అనుగుణంగా జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలన్నారు. విద్యార్థులు తమ మేధాశక్తిని ఉపయోగించి ఉన్నత స్థాయిలో రావాలని, యువతలో ఉన్న శక్తిని వెలికితీసి నైపుణ్యతంతో ప్రతిభ చాటాలని సూచించారు. వనపర్తి యువజనోత్సవాలను చేపట్టిన అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. అనంతరం విద్యార్థులు జానపద కళారంగ ప్రదర్శన కార్యక్రమాలను చేపట్టారు. యువజన ఉత్సవాల్లో జానపద నృత్యము , జానపద గేయం,కథా రచన, డెకరేషన్, పోస్టర్ మేకింగ్ ,ఫోటోగ్రాఫి పోటీలను నిర్వహించారు.యువజన ఉత్సవాల్లో నిర్వహించిన కళారంగ పోటీల్లో 200 మందివిద్యార్థులు పాల్గొననగా విజేతలకు అదనపు కలెక్టర్ లోకల్‌బాడీస్‌సంచిత్ గంగ్వార్ బహుమతలను ప్రధానం చేసి అభినందించారు. మొదటి బహుమతి పొందిన విజేతలను రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనడానికి పంపుతామని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్‌వాకిటిశ్రీధర్,ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేస్తున్న దృశ్యం

# మహానేత పీవి నరసింహారావు

● రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, డిసెంబరు 23 ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని పీఈ నరసింహారావు 19వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని పివి ఘాట్‌లో మాజీ ప్రధాని పీవికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘనంగా నివాళులర్పించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సకల కోవిదుడు అని ఆయన రాజనీతిని కొనియాడారు. పీవీ ఘాట దగ్గర నివాళులర్పించి దేశానికి వారు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.



# సర్వపాపహరణం ఉత్తర ద్వార దర్శనం

ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకున్న భక్తులు

ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



ఉత్తరద్వారానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**దేవరకద్ర,డిసెంబరు23 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో శనివారం ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ప్రతి ఏడాది మండలంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహి స్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఆయా దేవాలయాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలకు సాంప్రదాయరీతిలో నిర్వహించారు.ఈ సందర్భంగాఆయా గ్రామాలలోని దేవాలయాలలోఉత్తరద్వారం ద్వార దేవతామూర్తులను భక్తులు దర్శించుకొన్నారు.వేడుకల సందర్భంగా దేవాలయాలలోని ఉత్తరద్వారాలను రకరకాలపూలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. దీంతో ఆయా దేవాలయాలలో భక్తుల రద్దీ కనిపించింది. దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) వేడుకలను ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని తరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ సునిల్‌కుమార్‌చారి,వ్యవస్థాపక వంశీయులు గోపాలచారి,భీమాచారి, రాఘవేంద్రాచారి, హనుమేశచారి, పరిమళాచారి,మేనేజర్ ప్రసాద్,గ్రామస్థులు,యువకులు పాల్గొన్నారు.

**దేవరకద్ర వాసవిమాత ఆలయంలో:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శనివారం ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకుడు హరిశంకం శర్మ అధ్వర్యంలో అమ్మవారికి వివిధ పూజలు నిర్వహించారు.ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.పల్లకిసేవ నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది.అనంతరం దేవస్థానంలో ఉత్తరద్వారం ద్వార భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారు.ఉత్తరద్వారాన్ని రకరకాల పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.అలాగే దేవరకద్రలోని చెన్నకేశవస్వామి దేవాలయంలో కూడ శనివారం ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానంలో ఏర్పాటు చేసిన ఉత్తరద్వారాన్ని శోభాయమానంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# క్రిస్మస్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు23 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎంబి చర్చిలో శనివారం రాత్రి క్రైస్తవులకు నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికారెడ్డి క్రిస్మస్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పర్ణికారెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే పెద్ద సంతోషకరమైన పండగ అన్నారు. చిన్నప్పుడు తానుకూడా క్రిస్మస్ పండగ కోసం క్రిస్మస్ ట్రీని ఎంతో అందంగా అలంకరించి ఆనందించేవారమని తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా తనను కలిసి చెప్పాలన్నారు. మీ అందరికి నేను ఉన్నానంటూ ఆమె భరోసా కల్పించారు. అనంతరం పాస్టర్, క్రిస్మస్ తాత, క్రైస్తవులతో కలిసి ఎమ్మెల్యే క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. కాగా చర్చి తరపున ఎమ్మెల్యేను సువిశేషమ్మ పాస్టర్ పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సిపిఓ గోవిందరాజన్, ఆ వార్డు కౌన్సిలర్ మహేష్, ఏడో వార్డు కౌన్సిలర్ సలీం, పాస్టర్, ఎంబి చర్చి సభ్యులు రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే

## శనేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



శనీశ్వరస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**బిజినేపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** నంది వడ్డెమాన్ గ్రామంలో మార్గశిర వైకుంఠ శనివారం శ్రీ సార్థా సప్తజేష్ఠ మాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా మార్గశిర తిల తైలాభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి మాట్లాడుతూ శనివారం ముక్కోటి, వైకుంఠ ఏకాదశి రావడంతో భక్తుల జన్మరిత్యా, గోచార రిత్యా గ్రహదోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వుల నూనె, జిల్లేడుపూలు, జమ్మి ఆకులతో పూజించారని అన్నారు. పరమ శివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మహాగణపతి స్వామి వారికి ప్రత్యక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులుతెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తర, అర్చనలు పూజలు చేశారు.కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గోపాల్‌రావు, గ్రామసర్పంచ్ వంగసుదర్శన్‌గౌడ్, ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమామహేశ్వర్,జయంత్,సాయి,సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.3159 ధర పలికిన ఆర్ఎన్ఆర్ ధాన్యం

**దేవరకద్ర,డిసెంబరు 23 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు శనివారం రైతులు 18 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.3159 ధర పలికింది.అతి తక్కువగా రూ.3094 ధర పలికింది.11 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అతి ఎక్కువగా కింటాల్‌కు రూ.9249ధర పలికింది.అలాగే అతితక్కువగా రూ.9219 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## నెట్ బాల్ పోటీలకు దరఖాస్తులు చేసుకోండి

**కొత్తకోట,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** నెట్ బాల్ అసోసియేషన్ జూనియర్ విభాగంలో పాల్గొనే బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎండి ముంతాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.కొత్తకోటలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (మానస బీఈడీ కళాశాల)ఆవరణంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా నుండి క్రీడాకారులు ఆధార్ కార్డ్,తగిన ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.ఇందులో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 30,31 అలాగే జనవరి 1 నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఉదయం9గంటలనుండి మధ్యాహ్నం వరకు కొనసాగుతుందని మరిన్ని వివరాలకు 998531350 సంప్రదించాలని కోరారు.

## రాజీ మార్గమే.. రాజ మార్గం

-30న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి: వెల్దండ ఎస్ఐ శ్రీనివాస్



**వెల్దండ, డిసెంబర్23 ప్రభాతవార్త:** రాజీ మార్గమే... రాజ మార్గమని ఎస్ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నెల 30న కల్వకుర్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్న క్రమంలో రాజీ చేసుకునే ఇరు వర్గాలు ఈ నెల 29 వరకు వెల్దండ పోలీస్‌స్టేషన్‌లో హాజరవుతే వారి కేసులను పరిష్కరించి కోర్టులో హాజరు పరిచి రద్దు పరిచే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రోడ్డు ప్రమాద సంఘటన కేసులు, చీటింగ్, చిటఫండ్స్, భూ తగాదాలు, వివాహ సంబంధ, చిన్న చిన్నదొంగ తన, అక్రమ ఇసుక రవాణా, మద్యం, పేకాట, ట్రాఫిక్, కుటుంబ సంబంధ కేసులు, డ్రంక్ ఆండ్ డ్రైవ్, లాక్ డౌన్‌లో నమోదైన కేసు విషయాలకు సంబంధించిన ఇరువురు తమ ఆధార్ కార్డులు తీసుకొని పోలీస్‌స్టేషన్ సంప్రదించాలన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, డిసెంబర్ 23 ప్రభాత వార్త:** మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన మెరుగు పోచమ్మ శుక్రవారం మృతి చెందారు. మృతు రాలి కుటుంబాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నారకట్ల రమేష్‌యాదవ్ పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబ ప్రజలకు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో శ్రీదర్ యాదవ్,లెక్చరర్ జెల్లెల్ల వెంకటయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

## సాహితీలో క్రిస్మస్ వేడుకలు

-వేషధారణలతో అలరించిన చిన్నారులు



**భూత్పూర్,డిసెంబర్ 23,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని సాహితీ కాన్సెప్ట్ స్కూల్ సోమ,మంగళవారాలలో క్రైవ సోదరులు జరిపే క్రిస్మస్ వేడుకల్ని శనివారం పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు మేరీమాత, కిస్మస్ తాత,మేరీల వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ(సత్యం)నేతృత్వంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.క్రిస్మస్ ప్రత్యేకత గూర్చి కరస్పాండెంట్ సత్యనారాయణతో పాటు ఉపాధ్యాయయలు చిన్నారులకు అర్థమయ్యే రీతిలో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బషీరాబేగం,ఉపాధ్యాయురాళ్లు వెంకటలక్ష్మి,స్రవంతి పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్‌పర్సన్

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోయే క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకుని రాబోయే క్రిస్మస్ పర్వదినాన్ని సంబంధించి, క్రిస్మస్ కానుకలను పంపిణీ చేసిన జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.



# దివ్యాంగులు గొప్ప మనసున్న కష్టజీవులు

●ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ●దివ్యాంగుడికి చేతి చంక కర్ర అందజేత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్23, ప్రభాతవార్త:** దివ్యాంగులు గొప్ప మనసున్న కష్టజీవులని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలోని ప్రజావాణి మందిరంలో జిల్లా మహిళా,శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల వేడుకలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న దివ్యాం గుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ప్రభుత్వం దివ్యాంగులకు ఫెన్షన్ పెంచుబోతుందన్నారు. వనపర్తిలో దివ్యాంగుల అసోసియేషన్‌కు స్థలం కెటాయింపు చేస్తామన్నారు. వనపర్తి ప్రజాభవన్‌లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటామని తమ సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా రావచ్చని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు తమ నైపుణ్యంతో అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతున్నా రన్నారు. వైకల్యం ప్రతిభకు అడ్డు కాకూడదని, దివ్యాంగులు సహితం నిరంతర శ్రమతో అద్భుతాలు సృష్టిస్తూ అందరికి ఆదర్శంగా నిలస్తున్నాం´న్నారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాలు దివ్యాంగులకు చేరేలా అన్ని చర్యలను చేపడతున్నామన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వ హిస్తున్న ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలపై మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని మీ సమస్యలు ఏమైనా ఉన్న తెలియజేయవచ్చునన్నారు. అనంతరం దివ్యాంగుల క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెలేతో కలిసి కలెక్టర్ బహుమతులను అందజేశారు.



దివ్యాంగులకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**దివ్యాంగుడికి చేతి చంక కర్ర అందజేత:** జూపల్లి వెంకట కృష్ణ అనే దివ్యాంగులు తనకు చేతి చంక కర్ర లేక నడువలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తన సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాడు. స్పందించిన కలెక్టర్ డిడబ్ల్యూఓ రామ మహేశ్వర్ రెడ్డిని పలిపించి తక్షణమే తనకు చంక కర్రను ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం వెంటనే అధికారి దివ్యాంగుడికి అందజేశారు. అక్కడే ఎమ్మెల్యే ఉన్న మాట్లాడుతూ దివ్యాంగుడి ఆరోగ్యం కోసం మెరుగైన చికిత్స అందేలా చూస్తామని భరోసాను ఇచ్చారు.ఈ సందర్భంగా దివ్యాంగుడు ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఎంపీపీ కిచ్చారెడ్డి, డిడబ్ల్యూఓ రామ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

●వైభవంగా శేషవాహనసేవ ●వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**దేవరకద్ర,డిసెంబరు23ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలకు సాంప్రదాయరీతిలో నిర్వహించారు.దేవస్థానంలో ఉత్తరద్వారం ద్వారా స్వామి వారిని భక్తులు దర్శించుకొన్నారు.వేడుకల సందర్భంగా దేవస్థానంలోని ఉత్తరద్వారాన్ని రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాలనుండి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు.దేవస్థానం కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు ఉదయం నుండే స్వామి వారి దర్శనానికి బారులు తీరారు.అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయంలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు.అలాగే దిగువ కొండ వద్ద నున్న శ్రీ అలివేలు మంగతాయారు,శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి దేవాలయాలలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు.దీంతో మన్యంకొండ దేవస్థానం జనసంద్రమైంది.ఎక్కడ చూసిన దేవస్థానం వద్ద భక్తులే కనిపించారు.

**వైభవంగా శేషవాహనసేవ :** మన్యంకొండ దేవస్థానంలో శనివారం తెల్లవారు జామున ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) వేడుకల సందర్భంగా స్వామి వారి పవిత్ర శేషవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ



దర్శనాలకు బారులు తీరిన భక్తులు



మన్యంకొండలో స్వామివారి శేషవాహనసేవ నిర్వహిస్తున్న సిబ్బంది

సందర్భంగా స్వామివారిని శేషవాహనంపై ఊరేగించారు.దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి శేషవాహనసేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్మరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. వేడుకలకు హాజరైన భక్తులు స్వామి వారి సేవను చూసి భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ఉత్తరద్వారం వద్దకు తీసుకెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనాలకు భక్తులను అనుమతించారు.అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో శేషవాహన సేవ సందర్భంగా స్వామి వారు శేషవాహనంపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సామర్థ్యాలను పెంపొందించాలి

●తొలిమెట్టు మండల నోడల్ అధికారి చంద్రశేఖర్

**ఉప్పునుంతల, డిసెంబరు23 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి సామర్థ్యాలను పెంపొందించాలని తొలిమెట్టు మండల నోడల్ అధికారి చంద్రశేఖర్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం వెల్గూరు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలను ఆయన సందర్శించారు. తొలిమెట్టు కార్యక్రమంలో అమలు చేస్తున్న రికార్డులను పరిశీలించారు. తొలిమెట్టులో అమలు చేస్తున్న రికార్డులను తెలుగు, గణితం, ఆంగ్లంలో వచ్చిన నూతన విధానాలను, కృత్యాలను, సోపానాల ప్రకారంగా విద్యాబోధనను నెలనెలా విద్యార్థుల ప్రగతిని అంచనా వేసే విధానాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో సమాజ భాగస్వామ్యాన్ని నెలకొల్పడానికితల్లిదండ్రులు, అభిమానులతో సలహా లు,సూచనలు తీసుకోవాలని దీంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎంతో దోహపడుతుందని ఎఫ్ఎల్ఎన్ అధికారి చంద్రశేఖర్ ఉపాధ్యా యులకు సూచించారు. వెల్టూరు కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలలో రికార్డుల పరిశీలన పిల్లల ప్రగతి గురించి ఆరా తీశారు.



కొరటికల్లు యుపిఎస్‌లో రికార్డులను పరిశీలిస్తున్న నోడల్ అధికారి చంద్రశేఖర్

ఇదేవిధంగా ముం దు ముందు తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు ఉపధ్యాయులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొలిమెట్టు నోడల్ అధికారి చంద్రశేఖర్‌తో పాటు, కాంప్లెక్స్ హెచ్ఎం రవిశేఖర్, తొలిమెట్టు రిసోర్స్ పర్సన్ రామస్వామి సిఆర్‌పి శ్రీను ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత నిర్బంద విద్య ఖచ్చితంగా అమలు చేస్తాం

**వీపనగండ్ల,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని గోపల్ దిన్నె గ్రామంలో వివిధ సమస్యలతో చదువుకోకుండా బడి మధ్యలోనే పిల్లల గురించి గ్రామంలో ఎంపీడీవో కథలప్ప,గ్రామ సర్పంచ్ విజయకుమార్,ఏఎస్ఐ చంద్రారెడ్డి తిరుగుతూ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు కుంటున్న బాల బాలికల ఉజ్వల భవిష్యత్తును చదువు మధ్యలో మాన్పించి చదువు కుంటున్న పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేయొద్దని, బాల బాలికలు చదువుకోవడం వలన తల్లిదండ్రుల ఇంటికి పెట్టకుండా, బడిలో పెట్టాలని అప్పుడే వారు చదువుకొని తమ జీవితాలను తీర్చిదిద్దుకుంటారని ఈ సందర్భంగా అన్నారు.మిట్ట కదుపు ఎల్లయ్య జ్యోతి దంపతుల కుమారుడు చందు (11)సం కుమార్తె అనూష (10సం) బడి మధ్యలోనే మానేసి గొర్రెలకు కాపలాగా వెళ్తున్నారు.గమనించిన అధికారులు మరియు ప్రజా ప్రతి నిధులు వారి తల్లిదండ్రులకు చదువుకోవడం వలన ఎలా అభివృద్ధి చెందుతారు అనే విషయం కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను క్రమంగా బడికి పంపించేటట్టుగా తల్లిదండ్రులను ఒప్పించి వారికి పాఠ్య పుస్తకాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి వెంకటేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ

**వంగూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** అయ్యప్పస్వామిని నీలం చేసుకునేందుకు భక్తులు 41 రోజు దీక్ష బూని నిష్ట నియమాలతో భక్తి శ్రద్ధలతో ఉదయం, సాయంత్రం వేళల్లో చన్నీటి స్నానం ఆచరిస్తూ స్వామి వారిని భక్తి పరవైశ్యమై కొలుస్తూ స్వామి వారి దీవెనలను పొందుతున్నారు. శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రంగాపూర్ సింగిల్‌విండో ఛైర్మన్ కుదుముల సురేందర్‌రెడ్డి తన వ్యవసాయ పొలంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములు స్వామి వారిని స్మరించుకుంటూ ఘనంగా మహాపడి పూజను నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించి సింగిల్‌విండో ఛైర్మన్ కుదుముల సురేందర్‌రెడ్డి బీక్ష కార్యక్రమాన్ని స్వాములకు,భక్తులకు అన్నదానకార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు ఉన్నారు.



## మన్యంకొండలో హైకోర్టు జడ్జి పూజలు



**దేవరకద్ర,డిసెంబరు 23 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారంహైకోర్టు హైద్రాబాద్ జడ్జి సివి. భాస్కర్‌రెడ్డి పూజలు నిర్వహించారు.దేవస్థానంలో జరిగే ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) వేడుకలను పురస్కరించుకొని ఆయన మన్యంకొండకు వచ్చి స్వామివారిని దర్శించుకొన్నారు.దేవస్థానానికి వచ్చిన హైకోర్టుజడ్జికి దేవస్థానం అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దేవస్థానంలో హైకోర్టుజడ్జి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనపై పురోహితులు అక్షింతలు చల్లి ఆశిర్వచనం పలికారు.స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.దేవస్థానం చరిత్రను దేవస్థానం ఛైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాస రాజులు జడ్జికి వివరించారు.అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయంలో కూడ హైకోర్టుజడ్జి పూజలు నిర్వహించారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 23, ప్రభాతవార్త:** వనపర్తి వెంక టేశ్వర స్వామి ఆల యంలో ఈ రోజు ముక్కోటి ఏకాదశి సంద´ర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఉత్స వాలలో పాల్గొనడం జరిగింది అనంతరం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ మీడియా ప్రతినిధులతో మాట్లా డుతూ ముక్కోటీ ఏకాదశి సందర్భంగా కుటుంబ సమేతంగా పాల్గొని వెంకట´శ్వర ఆలయం దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ ప్రజల ందరూ ఆయురారోగ్యాలతో సకల భోగభాగ్యాలతో ఉండాలని మరోసారి వైకుంఠ ఏకాదశి లో పాల్గొనాలని నూతన ప్రభుత్వం ఏర్పాటు అయినం దుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం సాఫీగా నడక నడవాలని కోరుకున్నారు.మరొకసారి వనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియ జేశా రు.ఈ కార్యక్ర మంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మున్సి పల్ కౌన్సి లర్ లక్ష్మీ రవి యాదవ్ చీర్ల సత్యం జయసుధ మధు గౌడ్ బ్రహ్మం చారి సుమిత్ర యాదగిరి విభూతి నారాయణ మాజీ మార్కెట్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్,కోఆప్షన్ నెంబర్ ఖైరున్ బేగం,షఫీ,ఏ ఆర్ గౌడ్ రామ్ రెడ్డి కూరగాయల రవి,మీడియా కోఆర్డి నేటర్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం..!

**కొత్తకోట,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** కొత్తకోటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అంటూ పర్యావరణ్ ఎన్జీవో నెట్వర్క్ తెలంగాణ సహకారంతో జె.ఎన్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.విద్యార్థులు,వారి తల్లిదండ్రులు కూరగాయలు ఇతర వస్తువులు కొనుగోలుకై ప్లాస్టిక్ కవర్లను వాడకుండా బట్ట సంచులన వాడాలని జె.ఎస్.ఆర్.ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజు అన్నారు.ప్లాస్టిక్ భూమిలో కరగడానికి వందల సంవత్సరాలు పడుతుందని అదేవిధంగా వాడిపడేసిన కవర్లను పశువులు ఇతర జంతువులు తినడం ద్వారా వాటికి హాని కలుగుతుందని ముందుందు మా సంస్థ ద్వారా విద్యార్థులకు ప్లాస్టిక్ రహిత వస్తువులు,బట్టతో తయారుచేసిన సంచులను ఉచితంగా అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నాగమణి,నర్స మ్మ,తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిస్తే కరోన వైరస్ వ్యాప్తి అరికట్టవచ్చు

**వనపర్తి టౌన్,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యాన డా.సాయినాథ్ రెడ్డి పోగ్రాం అధికారి అధ్యక్షతన శ్రీఅయ్యప్ప స్వామి ఆలయం నందు మండల దీక్ష చేపట్టి శబరిమల యాత్ర వెళుతున్న స్వాములకు కరోన వైరస్ సబ్ వెరియంట్ జెఎన్1 యొక్క లక్షణాలు మరియు వ్యాపించు మార్గాల గురించి వివరిస్తూ,కేరళలలో కరోన కొత్త వెరియంట్ ఎక్కువగా విస్తరించుచున్నది అని కావున స్వాములు మాస్క్ లు ధరించి పరిశుభ్రతలు పాటిస్తు,నీరు ఎక్కువ తాగడం,అవసరమైన జాగ్రత్తలు పాటిస్తే కరోన వైరస్ జిల్లాలో వ్యాప్తి చెందుకుండ అరికట్టవచ్చుని పడాల్సిన అవసరముంది అని, యాత్రకు వెళ్లివచ్చిన తరువాత ఎవరికైన లక్షణాలు అగుపడిన భయాందోళన గురికాకుండా వెంబడే దగ్గరలో ఉండే ఆసుపత్రుల యందు డాక్టరును సంప్రదించి తగిన పరీక్షలు,చికిత్స పొందాలని స్వాములకు సూచించి కరోన అవగాహన కర పత్రాలను మరియు స్టిక్కర్స్‌ను,మాస్క్ లను ఆలయ కమిటీకి అందించినారు.ఈ కార్యక్రమంలో డా పరిమళ,ఆలయ కమిటీ అధ్యక్షుడు నగేష్,గురుస్వాములుముత్తు,చారిమరియు సభ్యులు వెంకన్న, నాగరాజు, అశోక్ కురుమురుతి మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బండర్‌పల్లి దేవస్థానానికి వెండి అందజేత

**దేవరకద్ర,డిసెంబరు23 ప్రభాతవార్త:** దేవరకద్ర-చిన్నచింతకుంట మండలాల సరిహద్దులో ఉన్న బండర్‌పల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి దేవరకద్రకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కల్వకన్నయ్యశెట్టి కుటుంబసభ్యులు 110గ్రాముల వెండిని అందజేశారు.స్వామివారి వెండి పంచెకోసం వారు ఈ వెండిని దేవస్థానానికి అందజేశారు.అలాగే వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు అందజేశారు. స్వామి వారి ప్రసాదాన్ని దేవస్థానం అర్చకులు వెండి దాతలకు అందజేశారు.

## డిజిటల్ మాథ్యమెటిక్స్ క్విజ్ గ్రాండ్ సక్సెస్

**కల్వకుర్తి, డిసెంబర్23 ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా భారత గణిత శాస్త్ర పితామహుడైన శ్రీనివాస రామానుజన్ పేరుతో డివిజన్ లేవల్ మాథ్యమెటిక్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డు లెక్చరర్స్ సుధాకర్, బాలయ్య, తెలంగాణ మాథ్యమెటిక్స్ ఫోరం అధ్యక్షులు కూన శ్రీనివాస్‌లు హజరయ్యారు. కల్వకుర్తి డివిజన్‌లోని 20 ప్రభుత్వ గురుకుల, ప్రైవేటు హైస్కూల్ నుంచి ప్రతిభావంతులైన 40 మంది మాథ్యమెటిక్స్ క్విజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, కూన శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రపంచ గణిత మేధావి, గణిత శాస్త్రం మాంత్రికుడు, సహజ గణిత పండితులు, భారతదేశ కీర్తి ప్రతిష్టల్ని ప్రపంచ గణిత శిఖరాలపై ద్విగుణీకృతం చేసి 1729 సంఖ్యను తన పేరుకు సింబల్‌గా మార్చుకున్నాడని గొప్పగా కీర్తించారు. డిజిటల్ క్విజ్ ప్రోగ్రామ్‌లో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సరస్వతి శిశు మందిర్ స్కూల్ విద్యార్థులు, ద్వితీయ బహుమతి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, తృతీయ బహుమతి ఎంజెపీ హైస్కూల్ విద్యార్థులుగెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు మెమెంటో సర్టిఫికెట్స్,బహుమతులనుఅందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణు, సదానందంగౌడ్, మల్లేష్, శ్రీనివాస్, రమాకాంత్, బాల్‌రాజు, లక్ష్మీకాంత్, రాజేష్, భీమేష్, గిరిబాబు, నయీం, లక్ష్మయ్య, సంతోష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పరామర్శ

**జడ్చర్ల, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త అబేద్‌ను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పరామర్శించారు. శనివారం కార్యకర్త ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సారూ..పింఛన్ మంజూరు చేయండి

- రోడ్డు ప్రమాదంలో కాలు తొలగింపు
- మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో వినతి


ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ చేరుకున్న రాములు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** కూలీ చేస్తూ కుటుం బాన్ని వెల్లదీస్తున్న ఓ ఇంటి పెద్దను విధి వంచిం చింది. ప్రమాదంలో కాలు తీసేయడంతో కుటుంబపోషణ కరువై బతుకు భారమైంది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట గ్రామానికి చెందిన దాసరి రాములు కూలీ పని చేస్తూ తన కుటుం బాన్ని పోషిసు_న్నాడు. ఇంతలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కావడం తో వైద్యులు కాలును తొలగించారు. కుటుం బ పెద్ద అయిన తనకు కాలు లేక పోవడం తో కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా మారిందని వాపోయాడు. కూలీ చేస్తూ జీవనాన్ని సాగిస్తున్న తనకు పింఛన్ మంజూరు చేయాలని వేడుకుంటున్నాడు. వికలాంగుల పించన్ వచ్చేలా చూడాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు తన గోడును వెల్లబోసుకున్నాడు.

## తిరుమల సన్నిధిలో ఎమ్మెల్యే 'యెన్నం'



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** తిరుమల లోని శ్రీవారి సన్నిధిలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు శనివారం వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల చేరు కొని పూజలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ ప్రజలుక్షేమంగాఉండాలని,సుభిక్షంగాపంటలుపండాలనిస్వామిని ప్రార్థించారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు


నీటి సమస్యను అడిగి తెలుసుకుంటున్న జిల్లా అధికారులు

**చిన్నంబావి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు, చెల్ల పాడు,వెంకటంపల్లి గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్య గురించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి సురేష్ పై గ్రామాలలో పర్యటించారు. తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొం టున్న గ్రామాలకు స్థానికంగా నూతన బోర్లు వేయించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని అందులో భాగంగా జియాలజిస్ట్ యుగంధర్‌రెడ్డితో పలు చోట్ల బోర్ పాయింట్లు సైతం పరిశీలించడం జరిగిందని, జియాలజిస్టు రిపో ర్టు ఆధారంగా బోర్లు వేయడానికి ప్రభుత్వం ద్వారా సదరు గ్రామాలలో ముఖ్యంగా వెల్టూరు గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించడానికి కృషి చేస్తామని డిపిఓ సురేష్ తెలిపారు.గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకును పరిశీలించడం జరిగింది. వీలైనంత త్వరగా ప్రమాదకరంగా ఉన్న ట్యాంక్‌ను ఉపయోగించరాదని అన్నారు. ప్రజల దాహా ర్తిని తీర్చడానికి వెల్టూరు గ్రామానికి మరో లక్ష లీటర్ల వాటర్ ట్యాంక్ ఏర్పా టు చేయాలని కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్‌రావు కోరగా ఈ విషయంపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపి డిఓ రవి నారాయణ,ఎంపిఓ రామస్వామి,ఎపిఓ ధనుంజయగౌడ్, నాయ కులు కళ్యాణ్‌రావు, ఆయా గ్రామాల నాయకులు రామ్మోహన్, జగదీష్, శ్రీనివాస్,సుధాకర్‌రెడ్డి మౌలాలి, లక్ష్మణ్‌గౌడ్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్ యాదవ్, ఆకుల వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గోపన్‌పల్లికి ఆర్టీసి బస్సు నడపండి

-మహబూబ్‌నగర్ డిపో మేనేజర్‌కు గ్రామస్థుల వినతి



**దేవరకద్ర,డిసెంబరు 23 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లికి ఆర్టీసి బస్సు నడుపాలని ఆ గ్రామస్థులు శనివారం మహబూబ్‌నగర్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.గోపన్‌పల్లి నుండి దాదాపు 40 మంది విధ్యార్థులు చదువుల కోసం దేవరకద్ర,మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాలకు వెళ్తుంటారు,అయితే గ్రామానికి సరియైన బస్సు సౌకర్యం లేక విధ్యార్థులు సక్రమంగా చదువుకోలేక పోతున్నారు.ఈ విషయంలో బాలికలు పడే అవస్థలు అన్ని ఇన్ని కావు.విధ్యార్థులు బస్సులో వెళ్ళాలంటే దాదాపు 2కిలో మీటర్లు నడిచి గ్రామస్టేజి వరకు నడచుకొంటూ రావాల్సి ఉంటుంది.గ్రామానికి పరియైన బస్సు సౌకర్యం లేక చాలామంది చదువును అపేసిన సందార్భాలు కూడ చాలా ఉన్నాయి.కావున ఈ సమస్యను దృష్థిలో పెట్టుకొని గ్రామ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,సురేందర్‌రెడ్డి,బుచ్చన్న,రాంబాబు,వెంకటేశ్‌ల అధ్వ ర్యంలో కొంతమంది గ్రామస్థులు మహబూబ్‌నగర్ డిపో మేనేజర్‌కు గ్రామ స్థుల కలసి సమస్యను వివరించారు.అలాగే ఓ వినతి పత్రాన్ని కూడ అందజే శారు.కావున ప్రతిరోజు అటు వనపర్తి,ఇటు మహబూబ్‌నగర్‌లకు వెళ్ళే అమ్మా పూర్-వనపర్తి బస్సును గోపన్‌పల్లి గ్రామం మీదుగా వెళ్ళేలా తగు చర్యలు తీసుకోవాలని వారు అట్టి వినతిపత్రంలో పేర్కొన్నారు.

## ఘనంగా పీవీ నరసింహారావు వర్ధంతి

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, అపర చాణిక్యుడు స్వర్గీయ పీవీ నరసింహ రావు 19వవర్ధంతి సందర్భంగాబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం హౌసింగ్ బోర్డులో గల పి.వి. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ అన్ని రంగాల్లో భారత్ వెనుకబడి ఉన్న సమయంలో పి.వి. ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక విప్లవాత్మక మార్పులు,పారిశ్రామిక, విదేశాంగ, వ్యవసాయక విధానాల ద్వారా భారతదేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పర్చేందుకు విశేష కృషి చేశారని, ఆ ఫలితాలను ఇప్పుడు భారత ప్రజలు అనుభవిస్తున్నారని తెలి పారు.ఈసమావేశంలో కౌన్సిలర్ సుని ంద్ర కుమార్, సంఘం బాధ్యులు పెంటమరాజు, జగన్ మోహన్‌రావు, రాజశే ఖర్‌రావు, మురళీధర్‌రావు, భరత్‌కుమార్,ప్రకాష్‌శర్మ, వావిలాల రాజశేఖర్ శర్మ, ఆనంద్‌శర్మ, రాజశేఖర్ శర్మ, చంద్రమోహన్, సతీష్, లక్ష్మికాంత్‌రెడ్డి, రాధిక, సురేఖ ఉన్నారు.



# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**చిన్నచింతకుంట, డిసెంబరు23 ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకుని మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీ పంలోని దేవరగట్టులోని కాంచన గుహలో వెలసిన శ్రీకురుమూర్తి స్వామిని ఉత్తరద్వారం నుంచి భక్తులు దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారి ప్రధానాల యంలో ప్రత్యేకంగా ఉత్తర ద్వారం నుంచి దర్శనం సర్వపాపహరణం అంటూ భక్తులు విశ్వసిస్తారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ఏర్పా టుతో పాటు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద పండితులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

**శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న డిఐజి:** ముక్కోటి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకుని జోగులాంబ జోన్ డిఐజి ఎల్‌ఎస్ చౌహాన్ ఉత్తరద్వారం నుంచి శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. అంత కు ముందు కొండపై గల ముఖద్వారం వద్దకు రాగానే ఆలయ మర్యా దల్లో భాగంగా డిఐజికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ప్రధాన ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తరద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడ వేద పండ తులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డిఐజి చౌహా న్‌ను అర్చకులు శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు ఇచ్చారు. డిఐజి వెంట ఎస్సై ఆర్. శేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

**ఉప్పునుంతల, డిసెంబరు23 ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని మామిళ్లపల్లి గ్రామం లో ఉత్తరద్వారంలో గల లక్ష్మినరసింహస్వామి ఆలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అతిపెద్ద దేవాల యమైన లక్ష్మినరసింహస్వామి ఆలయ అభివృద్ధికి చేస్తామని, వచ్చే బ్రహ్మోత్సవాలకు వ్రతం (తేరు), కళ్యాణ మంటపం పనులు చేపట్టేం దుకు తాను పూర్తిగా కృషి చేస్తానని, తన సహకారం అందిస్తారని భరోసా ఇచ్చారు. తదుపరి ఆలయ ఈఓ శ్రీనివాసరావు, ఛైర్మన్ రామ స్వామిగౌడ్, పూజారులు, గ్రామస్తులు అచ్చంపేట ఎమ్మెల్యేడా డా. చిక్కుడు వంశీకృష్ణ గెలుపొంది మొట్టమొదటిసారిగా ఆలయానికి రావ డంతో వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి, ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి,కంసానిపల్లి సర్పంచ్ లక్ష్మినారాయణ,నాయకులు వేముల నరసింహారావు, తిప్పర్తి నరసింహారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడపాల గోపాల్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, బిసిసెల్ మండ ల అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖం గౌడ్, మామిళ్లపల్లి గ్రామస్తులు రాజాల్‌రావు, బాల్‌రావు, మోహన్‌గౌడ్, అర్జున్‌రావు, సైదులు, సుదర్శన్, రాజిరెడ్డి, సింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్, ఇమామ్‌గౌడ్ తదితరులున్నారు.

**బిజినేపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని వట్టెం, పాలెం, గంగారం, బిజినేపల్లి, ఖానాపూర్, వడ్డెమాన్ వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వెంకటేశ్వరస్వామి దర్శనార్థం భారీ ఎత్తున భక్తులు పోటెత్తారు. తెల్లవ ారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో క్యూలైన్‌లో నిల్చుని స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఉత్తరద్వార దర్శనాల కోసం వైష్ణవ ఆలయాలను రకరకాల పుష్పాలతో దర్శనం కోసం సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్దారు. ప్రముఖులు, సామాన్య భక్తులతో వైష్ణవాలయాలు కిటకిటలాడాయి. భక్తుల తాకిడి దృష్ట్యా ముందుగానే ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం తెల్లవారుజాము నుండి వేలాది మంది భక్తులతో వెంకన్న కొండ సందడిగా మారింది. గుబ్బ నరేష్ సోదరుల సహకారంతో ఈ ఉత్సవాలు ఆలయ వ్యవస్థాపక సభ్యులు సండడి ప్రతాపరెడ్డి నేతృత్వంలో ప్రధాన అర్చకులు కారం పూడి కృష్ణమాచార్యులు అర్చకత్వంలో ప్రత్యేక పూజలు చేయగా వేలాదిగా భక్తులు ఉత్తర ద్వారము గుండా శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు.

**వెల్దండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పాండురంగనాయక దేవాల యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్ర మాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్క రించుకొని ఆలయంలో మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. పూజా కార్య క్రమంలో వై.కృష్ణారెడ్డి, ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్య, సుధాకర్‌రెడ్డి, రంగారావు, వీరారెడ్డి, దశరథంరావుతో పాటు అరుణమ్మ, దివ్య, మహిళా భక్తులు పాల్గొన్నారు.


ఉత్తరద్వారం నుంచి భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు









**వనపర్తి టౌన్,డిసెంబర్ 23,ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలోని శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే మేఘరెడ్డి దంపతులు వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అర్చకులు అనంతరం వికాస తరంగిణి కార్యకర్తలు చేస్తున్న సేవలను చూసి వారితో ముచ్చటించి వారుచేస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుని అభినందిం చారు, నర్మద.రాజేశ్వరి.ప్రమిల.పద్మమ్మ,అలివేలమ్మ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపురం మండలం,డిసెంబర్ 23,ప్రభాతవార్త :** వైకుంఠ ఏకాధశి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని రంగనాథస్వామి ఆల యానికి భక్తులు పోటెత్తారు.తెల్లవారు జామున నాలుగు గంటల నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.గర్భగుడిలోని మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీదేవి భూదేవి సమేత రంగ నాథస్వామిని శ్రీమహావిష్ణువు అవతార ఉత్సవమూర్తుల విగ్రహాలను పల్లకి సేవ ద్వారా ఉత్తరద్వారం నుంచి భక్తులు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమానికి స్థానికి ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి కుటుంబ సమేతంగా హాజరైప్రత్యేక పూజలునిర్వహించారు.భక్తులతాకిడితో ఆలయ ప్రాంగ ణంగోవిందనామస్మరణతో ఆధ్యాత్మిక సోభను సంతరించుకుంది.


ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు




ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

# ప్రణాళికబద్ధంగా పేదలందరికి సంక్షేమ పథకాలు

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** పేదలందరికి సంక్షేమ పథ కాలు అమలు చేయడంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని ఎమ్మె ల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో జిల్లా మైనార్టి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం తరుపున క్రైస్తవులందరికి కానుకలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్ప డిందని పేదల అభివృద్ధికి పాటుపడుతుందని సంక్షేమ పథకాలను ప్రతి సమస్యలు తెలపవచ్చునన్నారు. పేదలకు నిస్సహాయులకు అండగా నిల పడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, మత సామరస్యాన్ని కాపాడుతానని వనపర్తిలో క్రైస్తవ భవన్ నిర్మాణానికి అవసరమైన చర్యలను తీసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఎంపీపీ కిచ్చారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

# క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శం

● రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు : ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ● క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ

**చిన్నచింతకుంట, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఎంతో ఆదర్శనీయమని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు శనివారం జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ లో అధికారంలోకి రాగానే రెండు రోజు లలో ఎన్నికల్లో ప్రకటించిన 6 గ్యారం టీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షలతో కార్పోరేట్ వైద్యం అందించే పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మనీ ప్రజాసంక్షేమానికై సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ల అభి వృద్ధికై ప్రత్యేక కృషి చేస్తుందని, చర్చిల్లోని పాస్టర్లకు ఆర్థిక భరోసా కల్పిం చేందుకు కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా నన్ను ఎమ్మెల్యేగా గెలి పించిన భగవంతునికి కృతజ్ఞుడిగా ఉంటానన్నారు. కరుణ, ప్రేమతోనే సన్మార్గంలో నడవాలని యేసుక్రీస్తు బోధించారని ఆ బోధనల ను ప్రతి ఒక్కరు ఆచరించాలని జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణమ్మ అన్నారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్‌చేసి క్రిస్మస్ పండగ శుభాకాం క్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు దుస్తులను అందజేశారు. అనంతరం ప్రేమవిందునుఏర్పాటు చేశారు.కార్యక్రమంలో విండో ఛైర్మన్ సురెం దర్‌రెడ్డి, ఎంపిటిసిలు ఉషారాణి ప్రేమ్‌కుమార్, నెల్సన్, స్వప్న శివ కుమార్, నెల్లికొండి సర్పంచ్ వెంకటేష్, కో ఆప్షన్ మహమూద్, మాజీ కో ఆప్షన్ జిజి పౌలు, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, పార్టీ నాయకులు విజయసారథిరెడ్డి, వెంకటేష్, శ్యాంసోన్, ప్రతాప్, గుండన్న, ఆయా గ్రామాల పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.




క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని వినతి

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని మక్తల్ ఎమ్మె ల్యే వాకిటి శ్రీహరి శనివారం హైకోర్టు న్యాయమూర్తి సి.వి. భాస్క ర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నారాయణపేట జిల్లా కోర్టు పరిశీలనకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి భాస్కర్‌రెడ్డిని, జిల్లా కోర్టు న్యాయమూర్తి మహ్మద్‌రఫీని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. మక్తల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు విష యమై హైకోర్టు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారు.

## సామాజిక సేవలు గుర్తించి అంబేద్కర్ ప్రతిభా పురస్కారానికి ఎంపిక

**లింగాల, డిసెంబరు 23 ప్రభాతవార్త:** మండలంలోని అవుసలికుంట గ్రామానికి చెందిన గద్ద శ్రావణ్‌కుమార్ అంబేద్కర్ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇతను అదే గ్రామంలో ఉంటూ బిఎ, బిఈడీ, ఎంఎ తెలుగుపూర్తి చేసి జాబ్‌కోసం చూస్తూ గ్రామంలోని కొంత మంది విద్యార్థులకు చదువు నేర్పిస్తున్నాడు. 2014 నుంచి గ్రామంలోని విద్యార్థులకు ఫ్రీగా కోచింగ్ ఇస్తూ గురుకుల పాఠశాలల ఎంపికకు పరీక్షలు వ్రాయించి ఇప్పటి వరకు 102 మంది విద్యార్థినీ, విద్యార్థులకు గురుకుల పాఠశాలలో చదువుతున్నారని తెలిపారు. అంతే కాకుండా మధ్యలో చదువు మానేసిన వాళ్లకు మోటివేషన్ చేయించి ఓపెన్ పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ చేర్పిస్తున్నాడు. శ్రావణ్‌కుమార్ చేస్తున్న సేవలను గుర్తించి ఈనెల 28న హైదరాబాద్‌లో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో సన్మానం, అంబేద్కర్ ప్రతిభా పురస్కారం అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జాతీయ సాహితీ కళా ప్రతిభ పురస్కారాలు 2023 అంబేద్కర్ ప్రతిభా పురస్కారానికి ఎంపిక కావడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## నేడు మాజీ కేంద్రమంత్రి మల్లికార్జున్ వర్ధంతి

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు23 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం మాజీ కేంద్రమంత్రి మల్లికార్జున్ 21వ వర్ధంతి నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సిజె బెనహర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గం. లకు స్థానిక పద్మావతీ కాలనీలో గల మల్లికార్జున్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందని అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మల్లికార్జున్, కుటుంబ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని పార్టీ శ్రేణులు పాల్గొ నాలని ఆయన కోరారు.

## అయ్యప్పస్వామి మహా మండల పూజ

**వనపర్తి టౌన్,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి మండల పూజకు సహకారం అందించడం ఆత్మసంతృప్తి కలిగిస్తుంది..ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటున్న మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు ప్రతి సంవత్సరం డిసెంబర్ 26 తేదీన నిర్వహించే మండల పూజ కార్యక్రమాన్నికి సహ కారం అందించినట్లుగానే ఈ సంవత్సరం కూడా రావుల.చంద్రశేఖర్ రెడ్డి 1,00,000 రూపాయలు ఆర్థిక సహకారం నందిమళ్ళ.అశోక్ గురు స్వామి ద్వారా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగేష్,ప్రధాన కార్యదర్శి ముత్తు గురుస్వామిగార్లకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అయ్యప్పస్వామి నాకు శక్తి ఇచ్చేవరకు సహకారం అందిస్తానని అన్నారు.ఆలయ కమిటీ అధ్యక్షులు నాగేష్ ప్రధాన కార్యదర్శి ముత్తు స్వామి మాట్లాడుతూ రావుల గతములో ఆలయ అభివృద్ధికి చాలా సహ కరించారని ఆలయ నిర్మాణానికి 10,00,000 ప్రభుత్వ నిధులు,తన సొంత నిధులతో ఆలయములో ఇన్వర్టర్,వారి అమ్మ పేరిట ప్రధాన ముఖద్వారం నిర్మాంచారని అన్నారు.మాకు సహకరిస్తున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి విధంగా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గట్టు.వెంకన్న,నాగరాజు,వెంకటేశ్ యాదవ్, బాలరాజు, నక్క. వెంకటేష్ ,బాలరాజు గురుస్వాములు తదితరులు,నందిమల్ల.అశోక్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**మక్తల్, డిసెంబరు 23 ప్రభాతవార్త:** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్లపల్లి వాగు నుండి అక్రమంగా మక్తల్‌కి ఇసుక తరలిస్తుంటే మక్తల్ పోలీసులు గుర్లపల్లి శివారులో రెండు ట్రాక్టర్లు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పర్వ తాలు తెలిపారు.పట్టుబడిన ట్రాక్టర్లవివరాలలో టిఎస్35 3133 మొగు లప్ప,ఓనర్‌గొల్ల శ్రీను,గుర్లపల్లి గ్రామంమక్తల్, టిఎస్ 05 యుడి 1145 డ్రైవర్‌కృష్ణయ్య,ఓనర్‌ఆర్.అశోక్‌గుర్లపల్లి,మక్తల్ ఎస్సై తెలిపారు.

## ఘనంగా భగవద్గీత జయంతి ఉత్సవం

**చిన్నంబావి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రలో భగవద్గీత జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా గీతా జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ టీచర్ మోహన్, నాట్య కళాకారుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో గీత నాట్య కార్యక్రమం, గీతా పారాయణం, గీత ఉద్భవించిన రోజు కావడంతో, సకల మానవాళికి దిక్సూచి, సూర్యో దయం లాంటిది భగవద్గీత అని పలువురు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా చిన్నంబావి మండల కేంద్రంలో విద్యార్థులు, విద్యార్థినిలు, ఉపా ధ్యాయులు మానవాళికి గీత సందేశాన్ని పాటలు, నాట్యంతో వివరిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కొత్త కళ్యాణ్‌కుమార్, సర్పంచ్ రంజిత్‌కుమార్,కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, రాజకుమార్‌నాయుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, వివిధ గ్రామాల ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ పోటీల్లో పియు క్రీడాకారుడు ప్రతిభ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు23 ప్రభాతవార్త:** పంజాబ్ రాష్ట్రం లోని గురు కాశీ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ సౌత్‌జోన్ పోటీల్లో పాలమూరు విశ్వవిద్యాలయానికి చెందిన క్రీడాకారుడు సత్తా చాటాడు. ఎన్. విష్ణువర్ధన్ ఏకపాత్ర ఆర్చరీ విభాగం లో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు ఎంపిక య్యాడు. ఈ మేరకు విష్ణువర్ధన్‌ను పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌లు లక్ష్మికాంత్ రాథోడ్, రిజిస్టర్ మంగతాయారు, ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డి తదితరులు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కల్వకుర్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన నవా జ్ ఇటీవల మార్చాల గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాయితీ ఆశాదీప్‌రెడ్డి మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం, 50కిలోల బియ్యాన్ని సమకూర్చారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడు నవాజ్ కుటుంబాన్ని పరామర్శించి కాయితీ ఆశాదీప్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల నగదు ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యాన్ని అందించి మృతుడి కుటుంబానికి అండగా నిలు స్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, దాస్యనాయక్, సైదులుయాదవ్, సోఫి, అబ్దుల్, రఫీ, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కొండయ్య వర్ధంతి

**మక్తల్, డిసెంబరు 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాసరిదొడ్డి గ్రామంలో మాజీ పాత్రికేయుడు వద్వాట్ కొండయ్య 2018సం॥లో మండల కేంద్రానికి సమపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరు గత ప్రజాశక్తి, విశాలాంధ్ర తదితర పత్రికల్లో పనిచేసి రోడ్డు ప్రమా దంలో మృతి చెందడం బాధాకరమని వారిని స్మరించుకుంటూ దాసరి దొడ్డి గ్రామ అచలపక్ష నాయకులు వారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చిన్నదాసరి నర్సింలు, సిపిఐ కొండయ్య, ప్రజాపంథా భగవంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మినారాయణ, మడుగు రాఘవేంద్రప్ప, సిపిఎం గోవిందరాజుతో పాటు గ్రామస్తులు పెద్ద బాలరాజు అమ్మపోల పూల గోపాల్, కటకల్లి గోకరప్ప, రామలింగప్ప, చిన్న దాసరి వెంకటేష్, ఆర్‌ఎంపి గోవింద్, జి.బాలరాజు తదితరులు ఘనంగా నివాళుల ర్పించారు.


తిరుమలను దర్శించుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## తిరుమల ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** వైకుంట ఏకదాశి సందర్భంగా తిరుమలలో శ్రీవారిని ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి అనుపమ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం తెల్లవారు జామున దైవదర్శనం చేసుకున్నారు. కాగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. పూజ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, పండరిరెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే


మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**నారాయణఖేడ్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** మీ వెంటే మేము ఉన్నామని సిర్గాపూర్ మండలం చీమల్‌పాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డిని నారాయణఖేడ్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కలువగా నేను ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటానని అన్నారు. మీకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యేనఅన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బస్వారాజ్ పాటిల్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే**

**నారాయణఖేడ్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** వైకుంట ఏకాదశిని పురస్కరించుకుని నారాయణఖేడ్ మండలం హన్మంతరావుపేటలోగల వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రజలు సుఖశాతులతో ఉండాలని కోరుకున్నానని చెప్పారు. వీరివెంట కూతురు శ్రేయరెడ్డి, హన్మంతరావుపేట గ్రామసర్పంచ్ దత్తు,మాజీ సర్పంచ్ రాములు, వార్డుసభ్యులు, గ్రామపెద్దలు, పురోహితులు పాల్గొన్నారు.

**పేదలకు అండ సిఎం సహాయ నిధి...**

**నారాయణఖేడ్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** పేదలకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. నిజాంపేట మండల కేంద్రానికి చెందిన తంతిరి సంగయ్య తండ్రి రాజయ్యకు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వారు సీఎం నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.36000 మంజూరయ్యాయి. శనివారం వారి కుటుంబ సభ్యులకు భూపాల్‌రెడ్డి చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో నిజాంపేట సర్పంచ్ జగదీశ్వర్‌చారీ, ఉప సర్పంచ్ రాంచందర్‌రావు, వార్డు సభ్యులు యాదగిరి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## సర్వ మతాలకు నెలవు సిద్దిపేట : ఎమ్మెల్యే హరీష్‌రావు


క్రిస్మస్ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** సిద్దిపేట సర్వ మతాలకు నెలవు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటలో గాడ్ విజన్ అసోసియేషన్, పాస్టర్స్ యూనియన్ అధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ వేసే సమయంలో వెంకటేశ్వరస్వామి ఆలయం, సిద్దిపేట చర్చ్‌లో ప్రార్ధనలు చేస్తానని గుర్తు చేశారు. సిద్దిపేట అంటేనే సర్వ మతాలను గౌరవించే సంస్కృతి ఉందన్నారు. ఏసు ప్రభు అందరివాడు అని దసరా, బతుకమ్మ పండుగలకి ఏవిధంగా కానుక ఇస్తామో క్రిస్మస్‌కు క్రిస్టయన్‌లకు కానుక ఇచ్చి గౌరవించామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, నెలిమెల్లి సికేందర్, ఫాస్టర్లు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

**తుది శ్వాస వరకు మీ సేవలో ఉంటా...**

తుది శ్వాస వరకు మీ సేవలో ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో శనివారం సిద్దిపేట నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులతో పాటు 59 జీవో పట్టాలను పంపిణీ చేసి మాట్లాడారు. సిద్దిపేట పెద్దాసుపత్రిని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో 11 వేలమందికి రూ.93 కోట్ల కళ్యాణ లక్ష్మీ ద్వారా ఆర్థిక చేయూతనిచ్చామన్నారు. పేదంటి అడబిడ్డ పెళ్లికి అసరాగా నిలచామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ కుదుర్చుకోవడమే రాజమార్గం

**జూనియర్ సివిల్‌జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ అనిత**

**నర్సాపూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** క్షణికావేశంలో తగాదాలు పడి కేసులు నమోదు చేసుకొని కోర్టు చుట్టు తిరుగుతూ విలువైన సమయం వృధాచేసుకోకుండా రాజీ కుదుర్చుకోవడమే రాజమార్గమని జూనియర్ సివిల్‌జడ్జి, మండల్‌లీగల్ సర్వీస్‌కమిటీ చైర్మన్ నర్సాపూర్ కె.అనిత పేర్కొన్నారు. శనివారం మెదక్ జిల్లా న్యాయసేవాఅధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపూర్ కోర్టులో ఫ్రీ లోక్ అదాలత్ కార్యక్రమం మరియు న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటుచేయడం జరిగింది. ఈకార్యక్రమానికి న్యాయమూర్తి జూనియర్ సివిల్‌జడ్జి,మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ కె.అనిత పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు చట్టాల పైన అవగాహన కల్గిఉండాలన్నారు.క్షణికావేశంలో తగాదాలు పడి కేసులు నమోదు చేసుకొని కోర్టు చుట్లు తిరుగుతూ తమ విలువైన సమయం వృధా చేసుకోకుండా రాజీ కుదుర్చుకొని ఇరువురు కలిసి మెలిసి ఉండాలనితెలియ జేయడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లో స్థిరాస్తులు కొనుగోలు జరిపినప్పుడు భవిష్యత్తులో తగాదాలు తలెత్తకుండా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో పలు కేసులను తొలిగిస్తు అనంతరం పిఎల్‌సి కేసులు పరిష్కరించడం జరిగింది. కార్యక్రమంలోకౌడిపల్లి డిప్యూటీ తహాశీల్దార్ తారాబాయి,లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి,కౌడిపల్లి ఇరిగేషన్ ఏఈ రవిమోహన్, కోర్టు సూపరిండెంట్ జంగా శ్రీనివాస్, కోర్టు సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,న్యాయవాది రవినాయక్, టైపిస్ట్, అసిస్టెంట్ ఆంజనేయులు,లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్, కక్షిదారులు, వివిద గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


న్యాయ విజ్ఞాన సదస్సులో అనిత

# మెదక్ నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే చేసిందేమీలేదు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌గౌడ్, న్యాయవాది జీవన్‌రావు

**మెదక్ అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** పదేళ్ల అధికారంలోఉన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ మెదక్ ప్రజానికానికి, ఈ ప్రాంతానికి ఒరగ బెట్టింది ఏమి లేదని, అభివృద్ధి పేర మంజూరైన నిధులను సైతం ప్రక్కతోవ పట్టించడమే కాకుండా, పద్మ భర్త దేవేందర్‌రెడ్డి సాక్ష్యాత్తు రైతుల సొమ్ము కోనాపూర్ సొసైటీలో రెండున్నర కోట్ల రూపాయలు స్వాహా చేసిన విషయం మాజీ ఎమ్మెల్యే మరిచిపోయి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనమీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్‌చైర్మన్ కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్‌లు ఆరోపించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల విషయంలో 2024లో తరగతులను ప్రారంభించాలని తూతు మంత్రంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే పదవి శాశ్వతంగా కోల్పోయి నెల రోజులు కాక ముందే మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. ఏడుపాయల దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే పద్మ భర్త దేవేందర్‌రెడ్డి బినామీలు కాంట్రాక్టర్‌లుగా ఉన్నారని, టెండర్‌లన్నింటినీ రీకాల్ చేస్తామని వారు స్పష్టం చేశారు. రింగ్ రోడ్డు విషయంలో రెండుసార్లు ఎన్నికల్లో రింగ్ రోడ్డును తెస్తామని మెదక్ ప్రాంత ప్రజలను తప్పుద్రోవ పట్టించడమే కాకుండా, రింగ్‌రోడ్డు మొత్తం పూర్తిగా మాజీ ఎమ్మెల్యే పద్మ బినామీదారుల భూముల దగ్గర రింగ్‌రోడ్డు డిజైన్ చేయడం దురదృష్టకరమన్నారు. పదేళ్లలో కనీసం భూసేకరణ పనులు కూడా నిర్వహించలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మ అవినీతిపై తప్పకుండా విచారణ చేయిస్తామన్నారు. మున్సిపల్‌లో ఎస్‌డీఎం ని ధులతో పాటు మరో 50 కోట్ల నిధులు మాజీ ఎమ్మెల్యే పద్మ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అవారి శేఖర్, హఫీజ్ మోల్సాబ్, మాజీ కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్, శేఖర్, దాయర రవి, బొజ్జ పవన్, మంగ మోహన్‌గౌడ్, ఎస్‌డి. కృష్ణ, మున్నా, మార్గం నాగరాజు, రాంచందర్, నాగరాజు, మన్సూర్, పద్మ మనోజ్, బొద్దుల సంతోష్, లంబూ అహ్మద్, భూపతి, ఇస్మాయిల్, కరీం, సంజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సురేందర్‌గౌడ్, జీవన్‌రావు


ఆదర్శ రైతులను సన్మానిస్తున్న జిల్లా రైతు రక్షణ సమితీ నాయకులు

## ఘనంగా రైతు దినోత్సవం

**నర్సాపూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ శివారులోగల జలహనుమాన్ ఆలయం వద్ద జిల్లా రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ రైతు దినోత్సవ కార్యక్రమానికి జిల్లా రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్కపల్లి మైసయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్ ఆదర్శ రైతులు పాల్గొన్నారు.ఈసందర్భంగా రైతు బాంధవుడైన మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు ఆదర్శ రైతులను శాలూవాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కపల్లి మైసయ్యయాదవ్ మాట్లాడుతూ మాజీ ప్రధామంత్రి చరణ్‌సింగ్ రైతు సంక్షేమం కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు.రైతుల అభివృద్ధి కోసం శ్రమించి వారి సమసన్యల సాధన కోసం కృషి చేసినందున ఆయన చేసిన సేవలను గుర్తించి మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జన్మదినాన్ని అప్పటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం రైతు దినోత్సవంగా పరిగణించిందన్నారు. అయితే అప్పటి నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 న జాతీయ రైతు దినోత్సవాలను ప్రతిసంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు రక్షణ సమితీ గౌరవ అధ్యక్షుల అక్కపల్లి మైసయ్యయాదవ్, జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్ లతో పాటు ఏఈఓ దుర్గాప్రసాద్, గోపాలమిత్ర రామకృష్ణ, రైతులు అయ్యవారి మురళీ, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, సుధాకర్‌చారి, నాగేశ్, గోవర్ధన్‌గౌడ్ రైతులు పాల్గొన్నారు.

## ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడిగా అబ్రహంమాదిగ

**జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**


అబ్రహం మాదిగ కు నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

మహాజన్ సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) జిల్లా అధ్యక్షులుగా అబ్రహం మాదిగను నియమించారు. మంద కృష్ణమాదిగ ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులుగా నియామకం అయిన అబ్రహంమాదిగను నాయకులు శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సభలో ఘనంగా సన్మానించారు.

# రెండు వాహనాల సీజ్

**కంది, డిసెంబరు 23, ప్రభాతవార్త:**

అక్రమంగా తరలుతున్న రెండు వాహనాలను సీజ్ చేసినట్లు రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణరెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి మండలంలోని బ్యాతోల్, ఎర్దనూర్ గ్రామాల శివారులో అక్రమంగా ఇసుకును తరలించేందుకు సిద్దంగా ఉన్న రెండు వాహనాలను సీజ్ చేశామన్నారు.


వాహనాలను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు


ఏడుపాయల్లో టెండర్లు నిర్వహిస్తున్న దృశ్యం

### ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయానికి

## రూ. 2 కోట్ల 36 లక్షల ఆదాయం

**పాపన్నపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయంలో శనివారం నిర్వహించిన వేలంపాటలో ఆలయానికి 2 కోట్ల 36లక్షల 11వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, పాలక మండలి చైర్మన్ బాలగౌడ్, ఆలయ ఈఓ మోహన్‌రెడ్డిలు తెలిపారు. కొబ్బరి కాయలు, ఒడిబియ్యం, పూజా సామాగ్రి విక్రయాలు, ప్రోగు చేసుకునే హక్కుల కోసం వేలం పాటలు నిర్వహించగా కొబ్బరి, బోండాలను విక్రయించుకునే హక్కును 8 మంది పాట దారులు పోటీ పడగా మెదక్ పట్టణానికి చెందిన ధర్మకర్ లింగాజి 1 కోటి 11లక్షలకు హక్కును దక్కించుకున్నారు. ఒడి బియనయం ప్రోగు చేసుకునే హక్కును నాగ్సాన్‌పల్లికి చెందిన బి నర్సింలు గౌడ్ 86 లక్షల 50వేల రూపాయలకు, పూజా సామాగ్రి విక్రయాలు నిర్వహించుకునే నాగ్సన్‌పల్లికి చెందిన తిరుపతి 18లక్షల 50వేల రూపాయలకు హక్కును కైవశం చేసుకున్నారు. గత ఏడాది కన్నా ఒడి బియ్యం ప్రోగు చేసుకునే హక్కు ద్వార ఆలయానికి 15లక్షల రూపాయలు అదనంగా వచ్చాయన్నారు. కొబ్బరి కాయల వక్రయల్లో 20 లక్షలమేర ఆదాయం తగ్గగ, పూజా సామాగ్రి విక్రయాలలో 13.50 లక్షల ఆదాయం తక్కువగా వచ్చినట్లు పేర్కొన్నారు. ఇంత వరకు రెండు పర్యాయాలు నిర్వహించిన వేలం పాటలు వాయిదా పడగా శనివారం వేలం పాటలను పూర్తి చేశారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ రంగారావు,పాలక మండలి సభ్యులు వెంకటేశం, మనోహర్, మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, పెంటయ్య, సాయిలు, కిషన్, యాదయ్య, బాగారెడ్డి, చక్రపాణి, నాగభూషణం, టెండర్ దారులు, ఆలయ సిబ్బంది మదుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాస్ శర్మ, ప్రతాప్‌రెడ్డి, యాదగిరి, నర్సింలు, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

### శ్రీలక్ష్మీనరసింహస్వామికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

**వెల్దుర్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని హస్తాల్‌పూర్ గ్రామ సమీపంలో కొండ గుట్టలపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలను పద్మ, ఆంజనేయులు దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలకు పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మూలమూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, నాయకులు నరేందర్‌రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆంజనేయులుగౌడ్, ఆవుల రాజిరెడ్డి

# మెడికల్ కళాశాల ప్రారంభించాలి : పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** పేదలకు ఉపయోగపడే వైద్యకళాశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మెడికల్ కళాశాలలు మంజూరు చేసిందని, అందులో 25 జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ప్రారంభం కాగా మరో 8 జిల్లాల్లో ప్రారంభం కావాల్సి ఉందని తెలిపారు. అందులో మెదక్ జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలకు 180 కోట్లు మంజూరైనట్లు వివరించారు. మెడికల్ కళాశాల 2024 జూన్‌లో ప్రారంభించే విధంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర కమిటీ సమీక్ష చేసి వైద్య కళాశాల ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటే జిల్లాల్లోని ఎంతో మంది పేదలకు ఉపయోగపడుతుందని అన్నారు. కళాశాల కోసం డిమాండ్ చేయడం లేదని, వచ్చిన కళాశాలను కాపాడాలని కోరుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనులు కొనసాగించాలని అన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయితీలు ఎస్‌డీఎఫ్, ఎస్‌టీఎఫ్ నిధుల పనులు కొనసాగించాలన్నారు. ఎంసీహెచ్‌లో నెలకు 400 డెలివరీలు జరుగుతున్నాయని, అందులో 25 శాతం శానిటేషన్ సిబ్బందిని తగ్గించడం సరికాదన్నారు. ప్రజలు నమ్మకంతో ఎమ్మెల్యే గెలిపించారని, అదే నమ్మకాన్ని కాపాడే విధంగా తమ ప్రభుత్వం మజూరు చేసిన నిధులతో పనులు చేసేలు చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ కక్ష్య సాధింపులు సరికాదని, అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధికి మద్ధతు ఇస్తామని, కానీ ప్రజా సమస్యలు విస్మరిస్తే ప్రశ్నించి ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, ఎంపీపీ యమున జయరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, ఆర్‌కె. శ్రీనివాస్, ఆంజనేయులు, సాప సాయిలుతో పాటు పలువురు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి


పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

**మెదక్ అర్బన్, డిసెంబర్23 ప్రభాతవార్త:** పట్టణంలోని రామాలయంలో, వెంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం) సందర్భంగా జరిగిన పల్లకి సేవ, ఆరాధన, కోలాటం వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సతి సమేతంగా పాల్గొని సీతారామ స్వామి వారిని, శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి. ఈ సందర్భంగా సతీ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిని రామాలయ కమిటీ సాధరంగా ఆహ్వానించింది. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులను కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో సన్మానించి జ్ఞాపికలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తొడుపునూరి చంద్రపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు మధుసూదన్‌రావు, గాయత్రిగౌడ్, రాగి వనజ, కృష్ణాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు మహిపాల్‌రెడ్డి, శ్రీనునాయక్, భక్తులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన దేవాలయాలు


పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి దంపతులు

**అమీన్‌పూర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** మండలంలో వైకుంఠ ఏకాదశిని పలు ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఆలయాలను వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు. ఉదయం నుండే ఉత్తర ద్వారం గుండా భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు. గోవింద న్మామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం జరిగింది.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్మన్ దంపతులు..**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పీఎన్ఆర్ కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చౌటకూరి బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ, మంజుల ప్రమోద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాస్ యాదవ్, కొల్లూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భగళాముఖి అమ్మవారి సన్నిధిలో కామారెడ్డి ఎమ్మెల్యే


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి దంపతులు

**శివ్వంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీభగళాముఖి దేవాలయాన్ని శనివారం ఉదయం కామారెడ్డి ఎమ్మెల్యే కాటెపల్లి వెంకటరమణారెడ్డి దంపతులు సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ స్వాగతం పలకడం జరిగింది. ఈ ప్రాంతంలోనే శ్రీ భగళాముఖి అత్యంత శక్తిపీఠం నెలకొల్పిన విషయంతో పాటు అమ్మవారు కల్పించే యోగక్షేమాలతో ఉపాసకులు వెంకటేశ్వర శర్మ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి వివరించారు. పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి భగళాముఖి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజు శ్రీ భగళాముఖి అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు నారాయణగారి వినోద్‌కుమార్, సూర్యకుమార్‌గౌడ్, రాజిపేట కిషన్, పుల్లయ్యగారి నాగరాజు, వజ్జ శ్రీను గురుస్వామి ఉన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి-వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం


వెంకటేశ్వర స్వామికి పూనలు నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:** వైకుంట ఏకాదశిని పురస్కరించుకుని శనివారం మండలంలోని ఆయా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో సందడిగామారాయి. పాపన్నపేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పుణ్యాహావచనం, వెంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, వైకుంఠ ద్వార దర్శనం, శ్రీ సుదర్శన మహాయాగం, కలియుగ దైవమైన శ్రీ లక్ష్మీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామికి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గజవాడ రాజేశ్వర్ గుప్త ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు, భక్తులకు దైవ దర్శనానికి తగు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**కొల్చారం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని కొల్చారంలోని తిరుమలయ్యగుట్టపైన వెలసిన తిరుమలయ్యస్వామి, అలవేలు మంగ దేవతలకు శనివారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి కావడంతో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మురళీధర్ శర్మ పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో సర్పంచి, కరెంట్ ఉమారాజాగౌడ్, మాజీ సర్పంచి వడ్ల సునిత ప్రభాకర్, నాయకులు వనమాల అనిల్‌కుమార్, లక్ష్మీనారాయణ, కవిత సత్య నారాయణ, లింగోళ్ల ఆంజనేయులు, రామానుజం, యాదగిరి పాల్గొన్నారు.


తిరుమలయ్యస్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న భక్తులు